www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 22 జనవరి 2023
5
వైఎస్ఆర్

కథలన్నీ కన్నీళ్లు తెప్పిస్తాయి : డిప్యూటీ సీఎం

కడప అర్బన్ : 'అప్పు' పుస్తకంలోని కథలన్నీ కన్నీళ్లు తెప్పిస్తాయని, జీవితం నుంచి వచ్చిన కథలు గనుక హృదయాన్ని స్పృశిస్తాయని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాష అన్నారు. శనివారం నగరంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు యువ రచయిత షేక్ షబ్బీర్ హుసేన్ రచించిన కథల సంపుటి 'అప్పు'ను ఉప ముఖ్యమంత్రి ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ షబ్బీర్ కథలన్నీ జీవితంలో ఎదురైన సంఘటనలే గనుక వాటిలో జీవితాలు కనిపిస్తున్నాయన్నారు. కథకుడిగా తక్కువ సమయంలోనే షబ్బీర్ రాసిన కథలన్నీ పుస్తకంగా రావడం, అందులో సగానికి పైగా కథలకు బహుమతులు రావడం గొప్ప విషయమన్నారు. మరింత అధ్యయనంతోపాటు రచనలు కొనసాగించాలని, భవిష్యత్తులో షబ్బీరుకు రాష్ట్ర, కేంద్ర సాహిత్య పురస్కారాలు లభించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఎవరి ధీమా వారిదే!

- అధిష్టాన దర్శన బాటలో కడప టిడిపి నేతలు
- వరుస సర్వేలతో అధిష్టానం బిజీబిజీ

కడప టిడిపి టికెట్‌పై సిగపట్లు తప్పడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల దగ్గర నుంచి కడప అసెంబ్లి ఇన్‌ఛార్జి ఎస్.వి.అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి మధ్య పోటీ నెలకొంది. ముగ్గురు ఆశావహులు ఇటీవల టిడిపి అధిష్టానాన్ని వరుసగా కలుస్తుండడం ఆసక్తికరంగా మారింది. టిడిపి అధిష్టానం తరుపున చేపట్టిన ఇటీవలి సర్వేల్లో ముగ్గురు నాయకుల్లో అలంఖాన్‌పల్లికి చెందిన లక్ష్మీరెడ్డి ముందంజలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యం ఆసక్తికరంగా మారింది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప అసెంబ్లీ టికెట్ ప్రత్యేకతను సంతరించుకుంది. ఉమ్మడి కడప జిల్లాలోని పది అసెంబ్లీ టికెట్లలో కడప ప్రత్యేకతను కలిగి ఉంది. రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న పార్టీ తరుపున గెలుపొందిన అభ్యర్థికి కేబినెట్‌లో బెర్త్ దక్కడం ఆనవాయితీ వస్తోంది. 1983 అసెంబ్లీ ఎన్నికల దగ్గర నుంచి 2019 సార్వత్రిక ఎన్నికల వరకు అధికారం దక్కించుకున్న పార్టీ తరుపున గెలుపొందిన సిఆర్‌సి దగ్గర నుంచి నేటి ఎస్‌బి.అంజాద్‌బాషా వరకు కేబినెట్‌లో బెర్త్ దక్కిన సంగతి తెలిసిందే.

పోటా పోటీగా...

కడప అసెంబ్లీ టికెట్ దక్కించుకోవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు పార్టీలకు అతీతంగా పోటీ పడుతుండడం పరిపాటిగా మారింది. ప్రతిపక్ష టిడిపి తరుపున 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి హవాలో ఓటమి పాలైన ఎస్.వి.అమీర్‌బాబు మరోసారి మైనార్టీ కార్డు తరుపున టికెట్‌పై కోటి ఆశలు పెంచుకున్నారు. సీనియర్ టిడిపి నాయకులు లక్ష్మీరెడ్డి కుటుంబం కడప టికెట్‌ను ఆశిస్తోంది. పార్టీ తరుపున చేపట్టిన



బాదుడేబాదుడు, ఇదేంఖర్మ వంటి కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా చంద్రబాబు, లోకేష్ పర్యటనల సందర్భంగా జనసమీకరణ దగ్గర నుంచి పార్టీ కార్యక్రమాల్లో తనదైన ముద్రను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. మూడో అభ్యర్థిగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి తన సతీమణి పేరుతో కడప టిడిపి టికెట్ రేసులో నిలిచినట్లు ప్రచారం సాగుతోంది. వీరిలో లక్ష్మీరెడ్డి కుటుంబం బూత్‌ల వారీగా పార్టీ పటిష్టతకు సంబంధించిన వ్యవహారంపై దృష్టి సారించడం ఆసక్తికరంగా మారింది. టిడిపి అధిష్టానం కడప అసెంబ్లీ టికెట్ కేటాయింపు నిమిత్తం ఆరు రకాల సర్వేలతో కూడిన నివేదికల ఆధారంగా అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేయా లనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

అధిష్టానం బాటలో...

2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి కుటుంబం, తాజాగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కుటుంబం తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది. ఇందులో భాగంగా వారం ఒన్ టు ఒన్ పేరుతో నియోజకవర్గాల సమీక్ష నేపథ్యంలో అమీర్‌బాబు చంద్రబాబును కలిశారు. తాజాగా లక్ష్మీరెడ్డి కుటుంబం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు బృందాన్ని కలవడం ఆసక్తికరంగా మారింది. నేడో, రేపో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి కలిసే అవకాశం కనిపిస్తోంది.

అభ్యర్థిత్వం ఎవరికి?

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన అమీర్‌బాబు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించిన ఘనతను దక్కించుకుని రేసులో నిలిచారు. వైసిపి అభ్యర్థికి ధీటుగా బరిలో నిలిచి గెల వాలంటే ధీటైన అభ్యర్థిని నిలపాలనే ప్రచారాన్ని తెరపైకి వచ్చిన నేపథ్యంలో లక్ష్మీరెడ్డి కుటుంబం పేరు వినిపిస్తోంది. శ్రీనివాసులరెడ్డి తన సతీమణి పేరుతో కడప టికెట్ దక్కించుకునే రేసులో నిలవడడం ఆసక్తికరంగా మారింది. అధిష్టానం కడప టికెట్ కేటాయింపు అంశంపై ఆరు రకాల సర్వేలపై ఆధారపడి ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

రిమ్స్ కళాశాలలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

రిమ్స్ కళాశాలలో 'ఎన్ఎంసి' తనిఖీ

ప్రజాశక్తి-కడప సిటీ

కడప నగర శివారులోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో (రిమ్స్)లో పీజీ సీట్ల గుర్తింపు (రికగ్నైజ్డ్) కోసం ఎన్ఎంసి అధికారులు శుక్రవారం రాత్రి తనిఖీ చేశారని ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ పేర్కొన్నారు. అహ్మదాబాద్ (గుజరాత్) నుంచి జనరల్ మెడిసిన్ విభాగపు అధికారి జనక్ కుమార్, ఉదయ్‌పూర్ (రాజస్థాన్) నుంచి కంటి విభాగపు అధికారి డాక్టర్ విజయ్‌గుప్తా, అహ్మదాబాద్ (గుజరాత్) నుంచి గైనిక్ విభాగపు అధికారి డాక్టర్ యామిని త్రివేణి తనిఖీ చేపట్టారని ప్రిన్సిపల్ తెలిపారు. జనరల్ మెడిసిన్ విభాగంలో 12 సీట్లు, గైనిక్ విభాగంలో 7, కంటి విభాగంలో 3 సీట్ల గుర్తింపు కోసం అధికారులు తనిఖీ చేపట్టి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి, జనరల్ మెడిసిన్ విభాగాధిపాతి డాక్టర్ లక్ష్మిబాయ్, గైనిక్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి సుశీల, కంటి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్, సీనియర్ అసిస్టెంట్ ఫైరోజ్ బాషా పాల్గొన్నారు.

హజ్‌హౌస్‌ను ఉపయోగంలోకి తేవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

వైసిపి ప్రభుత్వం, ప్రజా ప్రతి నిధులు హజ్‌హౌస్ కార్యక లాపాలు కొన సాగించక పోవడం ముస్లిం సమా జానికి తీరని నష్టం, వెంటనే ఉప యోగంలోకి తేవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శనివారం హజ్ హౌస్ వినియోగ ఉద్యమ కార్యాచరణ సమావేశం హజ్ హౌస్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముస్లిమ్ సోదరుల ఏకాభిప్రాయంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో రాయలసీమ ముస్లిముల కోసం హజ్ హౌస్ పూర్తి చేసి ప్రారంభించారని తెలిపారు. దీనిని వినియోగంలోనికి తీసుకుని వచ్చి ఇక్కడ నుంచి హజ్ ఏర్పాట్లు చేయకుండా దొంగ సాకులు చెప్పి వైసిపి నాయకులు హజ్ హౌస్‌ను నీర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ముస్లిముల సౌకర్యార్థం టిడిపి హజ్ హౌస్ వినియోగంలోకి తేవడానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి ద్వారా చంద్రబాబు, లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి 175 నియోజ కవర్గాల్లో ధర్నాలు, నిరసనలు చేస్తామన్నారు. హైవేలో ధర్నాకు దిగుతా మని తెలి పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి మల్లిఖార్జున రెడ్డి, మైనారిటీ నాయ కులు షబ్బీర్ హుస్సేన్, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజూరు అహమ్మద్, సుభాని, ఇర్ఫాన్, ఖాజా, ఖాదర్‌సాబ్, బిసి మండల అధ్యక్షులు ఆటో బాబు, చెన్నూర్ అధ్యక్షులు చలపతి, బాలకృష్ణరెడ్డి, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎంలో పూర్వ విద్యార్థుల సందర్శన

కడప అర్బన్ : నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో 1999- 2003 బిటెక్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము దేశ , విదేశాలలో ఉన్నత రంగాలలో స్థిరపడ్డామని పేర్కొన్నారు. కళాశాలలో చదవడం ఎంతో గర్వకారణంగా ఉందని చెప్పారు. యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలు తీపి గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరింపు చేసుకుని స్మరించుకుంటూ సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కళాశాల అలుమ్ని కోఆర్డినేటర్ ఆచార్య టి. కిరణ్ కుమార్, సుధ, కళాశాల అలుమ్ని డీన్ డాక్టర్ టి. కిరణ్ కుమార్, రవిచంద్ర , వివిధ విభాగాల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



కెఎస్ఆర్ఎం పూర్వపు విద్యార్థులతో రాజేశ్వరమ్మ

'క్యాట్' ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

ప్రతిభచాటిన విద్యార్థులతో యాజమాన్యం

కడప : దేశవ్యాప్తంగా క్యాట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎజిఎం రమణయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కడప జోన్ నుంచి 74 మంది నగదు, 303 మంది మెడల్స్‌ను సాధిం చారని చెప్పారు. ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీ చైతన్యనే నంబర్ వన్ అని నిరూ పించిందని విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బి. ఎస్. రావు తెలి పారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యా ర్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సి- ఐపిఎల్, ఎంపిఎల్, ఐకాన్, సి -బ్యాచ్, మేడికాన్ వంటి పటి ష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్ వల్ల మా శ్రమే ఇలాంటి అద్భుత ఫలి తాలు సాధ్యమవుతున్నాయని డైరెక్టర్ సీమ తెలిపారు.

పిల్లలకు వసతులు కల్పించాలి : జడ్జి

కడప : ఆజాద్ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా అక్కాయపల్లిలో ఉన్న ప్రాంతీయ బాలసదనంను శనివారం సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత సందర్శించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వారు ఉంటున్న గదులను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు

'ఉద్యోగుల డిమాండ్లు గవర్నర్ తీరుస్తారా'

కడప అర్బన్ :ఉద్యోగుల డిమాండ్లు గవర్నర్ తీరుస్తారా అని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, రవికుమార్ ప్రశ్నించారు. శనివారం ఎన్‌జిఒ హోమ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌జిఒ అసోసియేషన్ ఉద్యోగులకు రావాల్సిన డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్నామని చెప్పారు. పెండింగ్ డిమాండ్లు సాధించామే తప్ప ఎవరినీ దూషించలేదని పేర్కొన్నారు. సూర్యనారాయణ సంఘాలను నాయకులను విమర్శించడం తగదన్నారు. ద్యోగులను మభ్య పెట్టడానికే గవర్నర్‌ని కలిశారని ఆరోపించారు. కార్యక్రమంలో సహ అధ్యక్షులు టి.తిమారెడ్డి, ఉపాధ్యక్షులు బాలపులయ్య, జాయింట్ సెక్రటరీ ఎన్. రాజశేఖర్,సిటీ అధ్యక్షులు కె.చినయ్య, కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి, సహాధ్యక్షులు శ్రీనివాసన్,కోశాదికారి నాగార్జున, సంయుక్త కార్యదర్శి పద్మనాభం, రాష్ట్ర కౌన్సెలర్ గౌస్ మోదీన్ పాల్గొన్నారు.

తూతూమంత్రంగా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

కడప :2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన ఆదాయ అవసరాలు, విద్యుత్ రిటైల్ ధరలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ తూతూమంత్రంగా సాగింది. మొదటి, మూడవ రోజుల్లో జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు ఎవరూ తమ అభ్యంతరాలను తెలియజేయకపోవడం విచారకరం. మూడు రోజుల పాటు నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ పేవలంగా సాగిందనే చెప్పవచ్చు. ఇందుకు ప్రధాన కారణం తగిన విస్తృత ప్రచారం లేకపోవడమేననే విమర్శలు విన్పిస్తున్నాయి. పలు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగ దారులు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలిపారు.

రహదారి పనులు ప్రారంభం

కలసాపడు : మండలంలోని అక్కివారిపల్లెలో శనివారం ఎంపిడిఒ మహబూబ్‌బి రహదారి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి రూ. 20 లక్షలు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. గడపగడపకు వచ్చిన సమస్యను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకుడు, మాజీ ఎంపీపీ సుధా రామకృష్ణారెడ్డి, సచివాలయ బూత్ కన్వీనర్ల కో-ఆర్డినేటర్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి మురారి, ఉప సర్పంచ్ వీరారెడ్డి, నాయకులు, శ్రీధర్, రాంబాబు, ఎంపిటిసి కుర్షిద బేగం, షరీఫ్, కో - ఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, సివి రమేష్ బాబు పాల్గొన్నారు.

వైవీయూ కృషి ప్రశంసనీయం

కడప అర్బన్: కాలంలో తెరమరుగవబోతున్న నాటకాన్ని అభివృద్ధి చేయడానికి యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం, రంగస్థల కళల అధ్యాపకులు నాటక పరిశోధనలో, ప్రదర్శనలో చేస్తున్న కృషి ప్రశంసనీయమని ప్రసిద్ధ నాటకకర్త పల్లేటి లక్ష్మీ కులశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల ప్రతిష్ఠాత్మక అప్పాజోస్యుల - విష్ణుభొట్ల - కందాళం ఫౌండేషన్ వారి విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కారం పొందిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్‌ను యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం అధ్యాపకులు, విద్యార్థులు అభినందిస్తూ శనివారం ఘనంగా సత్కరించారు.

అంధకారంలో 35 గ్రామాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యుత్ అంతరాయం కారణంగా మండలంలోని 35 గ్రామాలు అంధకారంలో కొట్టుమిట్టాడాయి. శనివారం ఎర్రగుంట్ల సంబ్‌స్టేషన్ వద్ద చేపట్టిన మరమ్మతుల కారణంగా విద్యుత్ అధికారులు ముద్దనూరుతో సహా 35 గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పదిగంటలైనా విద్యుత్ సరఫరా కాకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. అంతరాయానికి సంబంధించి అధికారులు ముందస్తు సమాచారం కూడా ఇవ్వలేదని పలువురు వాపోయారు. సకాలంలో స్పందించక పోవడంతో అంధకారంగా మారిందని ఆరోపిస్తున్నారు

డ్రైవర్ వృత్తిలో జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్

డ్రైవర్ వృత్తిలో ఎంతో జాగ్రత్త వహించాలని ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్, వైసీపీ సీనియర్ నాయకులు ఆఫ్జల్ ఖాన్ అన్నారు. శనివారం ఆర్‌టిఒ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో వారు మాట్లాడుతూ ప్రతి డ్రైవరూ మంచి శిక్షణతో పాటు కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు. డ్రైవర్ వృత్తిలో డ్రైవర్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో డ్రైవర్లకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతి డ్రైవర్ ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని తగు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఒ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, డ్రైవర్లు పాల్గొన్నారు. **డ్రైవర్లు తప్పక కంటి పరీక్షలు చేయించుకోవాలి** చూపు మందగించడం దూరపు వాహనాలను గమనించలేకపోవడం రోడ్డు ప్రమాదాలకు కారణలవుతున్నాయని, దృష్టి లోపాలు కలిగిన డ్రైవరులు ఎప్పటికప్పుడూ కంటి పరీక్షలను చేయించుకోవాలని డిటిసి కోరారు. డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ఒ డా.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ డ్రైవర్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పమాదాలను తగ్గించగలమని, కొంతమంది డ్రైవర్లు కంటి చూపు మందగించినప్పటికి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని, చాలా ప్రమాదాలకు దారితీస్తున్నాయని చెప్పారు. డ్రైవర్లకు కంటి, బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలు చేశారు.

జిఒ-1ని ఉపసంహరించుకోవాలి

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒనంబర్ ఒకటిని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్. నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయం ఆవరణలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల గొంతుకులను నొక్కే విధంగా జిఒను తెచ్చిందని చెప్పారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అన్నారు. విభజన హామీలు అమలు కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బస్సు జాతా తలపెడితే దానికి కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా అడ్డుకుందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి హోదా ఇవ్వలేదని తెలిపారు. ఇస్తానన్నారు ఇవ్వలేదు,కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రంతో పోరాడకుండా, ఉద్య మాలు చేసేవారిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళితే అక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు తగిలిందని తెలిపారు. హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయాలని చూడటం ఏ ప్రభుత్వాల వల్ల కాలేదన్నారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు సురేష్‌నాయక్, పవన్‌కళ్యాణ్‌పాల్గొన్నారు.

ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం

ప్రజాశక్తి- కడప అర్బన్

ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం నేటి సామాజిక అవసరమని ఆల్ ఇండియా గంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం నెహ్రూ పార్క్‌లో ఉన్న గంటసాల విగ్రహానికి నివాళులర్పించారు. చైతన్య వేదిక 12వ జాతీయ మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో సమకాలీన సమాజంలో సాంస్కృతిక కాలుష్యం పెద్ద ఎత్తున పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యుదయకరమైన విలువలతో కూడిన మంచి సమాజం ఏర్పడాలంటే ఘంటసాల పాటలు దోహదపడతాయని పేర్కొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ లక్ష్మణరావు
రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం

సైన్స్ సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి -కడప అర్బన్

ఆకట్టుకున్న షార్ రాకెట్ల ప్రదర్శన

ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి అభివృద్ధి చెందాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ, జెవివి నాయకులు లక్ష్మణరావు పిలు పునిచ్చారు. శనివారం జనవిజ్ఞాన వేదిక 35 ఏళ్ల చరిత్రలో మొదటిసారి రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నగరంలోని జయ రాజు గార్డెన్స్‌లో నిర్వహించారు. జాతీయ జెండాను పట్టభద్రుల ఎమ్మెల్సీ, జెవివి నాయకులు లక్ష్మణ రావు, జెవివి జెండాను పూర్వ నిట్ వరంగల్ ప్రొఫె సర్, జెవివి నాయ కులు రామచంద్రయ్య ఆవిష్క రించి కార్యక్రమం ప్రారంభించారు. 20 జిల్లాల నుంచి 41 టీములు, 150 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సైంటిస్టులు హాజరయ్యారు. ప్రారంభ సమావేశానికి జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ వందల సంవత్సరాలు గడిచి పోవుతున్నా ఇప్పటికి ఏ జంతువూ మాట్లాడలేదు, కేవలం మనిషి మాత్రమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అంటే మనిషి మెదడు మాత్రమే అభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి అవుతుందని తెలిపారు. క్రమంలో శాస్త్రీయ దృక్పథంతో ఆలోచి ంచడం, పాటించడం, అభివృద్ధి చేసుకోవడం వంటివి చేయాలని పేర్కొన్నారు. హరప్పా, మెహంజదారో లాంటి నాగరికతలు వాటి అభివృద్ధి గురించి వివరించారు. పిల్లల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక 30 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తోందని చెప్పారు. నిట్ మాజీ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ కను గొన్న సి.వి.రామన్, సైన్స్ దినోత్సవం గురించి, నోబుల్ బహుమతి గురించి పిల్లలకు వివరించారు. పరమాణువులు, కణాలు, ప్రోటాన్ల గురించి, క్లిక్క్ కెమిస్ట్రీ గురించి వివరించారు. గ్రహణాలొస్తే బయటకు రావద్దు, ఏపని చేయవద్దు, గుడులు మూసేయాలనే మూఢనమ్మకాలు పెంచి పోషించే పాలకులు ఉండడం దురదృష్టమన్నారు. సైన్స్ పట్ల సృజనాత్మకతను పెంపొందించుటకే చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మరో రిటైర్డ్ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్లు (తెలంగాణ జెవివి అధ్యక్షులు) మాట్లాడుతూ దేవుడు అనే భావన, పుట్టుక గురించి వివరించారు. సి.వి. రామన్ ఒక సారి పడవ ప్రయాణం చేస్తూ సముద్రం నీరు ఎందుకు నీలం రంగులో ఉందని ప్రశ్నించుకుని, పరిశో ధించారు, ప్రశ్నకు సమాధానం కనుగొని నోబుల్ ప్రైజ్ పొందారని వివరి ంచారు. షార్ డిజిఎం బాలమురళీ మాట్లాడుతూ పిల్లలలో స్పేస్ గురించి అవగాహన కలిగించడం కోసం అనేక పరికరాలు తెచ్చి ఎగ్జిబిషన్ పెట్టామని విద్యార్థులు ఉప యోగించుకుని విషయావగహన పొందాలన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు రఘునాథరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు, కెఎంఎంఆర్ ప్రసాద్, కుర్రా రామరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు బాల బయన్న, వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాల కార్యదర్శి బాలు, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.డి.దేవదత్తం, జిల్లా ఉపా ధ్యక్షులు వెంకటరామరాజు, సమతా రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, జిల్లా సమతా కన్వీనర్ పద్మావతి, కార్యదర్శులు సమీర్ బాషా, రంగ నాయకులు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశరెడ్డి, కోశాధికారి ప్రతాప్ రెడ్డి, జెవివి యూత్ నాయకులు డేవిడ్, రాజశేఖర్, అల్తాఫ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్సు ప్రదర్శన : షార్ నుంచి వచ్చిన సైన్స్ బస్సును సైంటిస్టులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పల్లవి, జ్ఞానేశ్వరి ఏర్పాటు చేసిన న్యాచురల్ వేస్ట్ మానేజ్ మెంట్ స్టాల్, శ్రీనివాస్ రెడ్డి చే ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్, బుక్ ఎగ్జిబిషన్ మరికొన్ని స్టాల్స్‌ను పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సైన్స్ క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఫలహారం!

ప్రజాదృష్టి

ఉమ్మడి జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం గుట్టుచప్పుడుగా సాగుతోంది. కేవలం వారం రోజుల వ్యవ. లో కడప జిల్లాలో బద్వేల్, అన్నమయ్య జిల్లాలో మదనపల్లి ప్రాంతాల్లో పెద్దఎత్తున పక్కదారి పట్టిన ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కిందట నుంచి గట్టిగా నిఘా ఉంచడంతో పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి అవకాశం లేకుండా పోయింది. 2024 సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రప్రభుత్వ నిఘా సడలిపోతోంది. ఫలితంగా కడప, అన్నమయ్య జిల్లాల నుంచి పిడిఎస్ బియ్యం ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా ఎగుమతి అవుతున్నాయి. జిల్లాల్లోని కొందరు డీలర్లు, ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ల నుంచి మిల్లర్ల దగ్గరకు యథేచ్ఛగా వెళ్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, బద్వేల్, రాయచోటి, రాజంపేట ప్రాంతాల్లోని కొందరు డీలర్లు నేరుగా మిల్లర్లకు తరలించి నూకలుగా మార్చి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. చౌకబియ్యం డీలర్లు తూకంలో తేడా చూపిస్తూ ఒక్కో వినియోగదారు నుంచి కనీసం కిలో చొప్పున తగ్గిస్తూ, ఆమేరకు డీలర్లు మిల్లర్ల చెంతకు చేర్చు తున్నారనే విమర్శలు పెద్దఎత్తున ఉన్నాయి. ఇటు వంటి దురాగతానికి బ్రేక్ పడాలంటే తూనికలు, కొలతలశాఖ అధికారులు దాడులు ముమ్మరం చేస్తేనే కొంత మేరకు వినియోగదారులకు ఊరట లభించే అవకాశం ఉంది. లేనిపక్షంలో అక్రమ రవాణా అంతు లేకుండా సాగుతూనే ఉంటుందనడంలో సందేహం లేదు. వారం రోజుల్లో కడప నగరంలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా దారులను పోలీసులు అదుపులోకి తీసుకుని విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా బద్వేల్ పట్టణంలో చౌక బియ్యంతో కూడిన లారీని బద్వేల్ ఆర్డీఓ అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించడం సంచలనంగా మారింది. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో రూ.4.60 కోట్ల విలువైన చౌకబియ్యం పట్టుబడడం తెలిసిందే. అంతకు ముందు కడప నగరంలో పెద్దఎత్తున పోలీసులు బియ్యం అక్రమార్కులను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కేవలం 10 రోజుల వ్యవధిలోని కడప, అన్నమయ్య జిల్లాల్లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా కావడం చర్చనీయాంశంగా మారింది. కడప, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వారం రోజుల వ్యవధిలో రెండు, మూడు ఘటనలు బయటపడితే, బయటపడకుండా ఇంకెన్ని లారీల చౌకబియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా అయ్యాయో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఏడాది కిందటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని నిఘా విభాగాల పరిధిలో ఉన్న అక్రమార్కులు ఒక్కసారిగా రెక్కలు విప్పుకుని విరుచుపడడం వెనుక మతలబేమిటో తెలియడం లేదు. పిడిఎస్ బియ్యం అక్రమార్కుల వెనుక ప్రజాప్రతినిధుల అండదండల హస్తం ఉందనే వాదన వినిపిస్తోంది. రాష్ట్రప్రభుత్వ పరిధిలోని నిఘా విభాగాలను మరింత పటిష్ఠం చేసి, పేదల బియ్యాన్ని అక్రమార్కుల బారి నుంచి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి - కడపప్రతినిధి

అందరికీ అందుబాటులో వైద్య సేవలు

ప్రజాశక్తి-చెన్నూరు

మాట్లాడుతున్న ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్

మండల వాసులందరికీ అన్ని రకాల వైద్య సేవలు అందేలా ఎంపిడిఒ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పిహెచ్‌సి కమిటీ చైర్మన్, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, డాక్టర్ చెన్నా రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు విలేకరులతో మాటా ్లడుతూ కెఒఆర్ఎం కాలనీలో సామాజిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేదని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో, చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకే చోట సిహెచ్‌సి, పిహెచ్‌సి లుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. కార్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఒపి, అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారన్నారు. పిహెచ్‌సిలో లభించే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రతి సోమవారమూ చర్మవ్యాధుల డాక్టర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు చేస్తారని మండలంలోని అందుబాటులో ఉండే ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు.

రైతు ఆత్మహత్యపై త్రిసభ్య కమిటీ విచారణ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని ఉప్పలూరు గ్రామంలో గత డిసెంబర్ 7న రైతు కాతా రామరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై శనివారం మండల త్రిసభ్య కమిటీ అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, ఎస్ఐ చంద్రమోహన్ విచారించారు. ఈ సందర్భంగా వారు రైతు రామరెడ్డి భార్య లక్ష్మీ సుబ్బమ్మ, కుమారుడు శివమోహన్‌రెడ్డిని మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన సొంత పొలంతోపాటు భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు. పంటలు సరిగా పండక పోవడంతో నష్టం వచ్చింది. అప్పులు ఎక్కువయ్యాయి. అవి తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు రైతు భార్య లక్ష్మి సుబ్బమ్మ తెలిపారని అధికారులు పేర్కొన్నారు. బ్యాంకులో బంగారు, పంట రుణాలు, బయట వ్యక్తుల వద్ద పంట కోసం చేసిన అప్పులు గురించి శివమోహన్‌రెడ్డి విచారణలో అధికారులకు తెలిపారన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ ఏసోబు పాల్గొన్నారు.

తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులు

ప్రజాశక్తి - ఖాజీపేట

అతి తక్కువ ధరకే వినియోగదారులకు అవసరమైన నాణ్యమైన నిత్యావసర వస్తువులు చేయూత మహిళ మార్ట్‌లో లభ్యంకానున్నాయని డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్ తెలిపారు. స్థానిక చేయూత మహిళ మార్ట్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాపార లావాదేవీల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేయూత మహిళా మార్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో ప్రభుత్వ పథకాల గురించి సమీక్షించారు. కార్యక్రమంలో మైదుకూరు క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ హరిప్రసాద్, ఎపిఎం శైలజ, సిసిలు గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్

జమ్మలమడుగు రూరల్ : కక్షిదారులు ఫిబ్రవరి 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్ కోరారు. స్థానిక కోర్టులో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కేసులు పరిస్కారం కాకుండా అలాగే పెండింగ్‌లో ఉన్న కక్షిదారులకు ఇది మంచి అవకాశమన్నారు. సివిల్ మరియు క్రిమినల్ కేసులే కాక అన్ని రకాల కేసులు రాజీ మార్గంలో పరిష్కారం అవుతాయన్నారు. పగలు ప్రతీకారాలు మాని, ప్రేమతో మెలిగే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. కోర్టు పరిధిలో ఉన్న న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారులు బాధితులకు వివరించి పరిష్కరించుకోవాలన్నారు.

పెండింగ్ బిల్లులకు పరిష్కారం చూపాలి

చాపాడు : మండలంలో ఎన్ఆర్‌జిఎస్, ఇతర నిధుల కింద చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఏవైనా ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి టి.లక్షుమయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. శనివారం మండల ఇంజనీరు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ పథకం, ఇతర నిధులు ద్వారా పనులు చేపట్టినప్పటికీ ఎంబుక్‌లు పూర్తి కాకపోవడంతో నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పనులు చేపట్టి నిధులు మంజూరు కానీ వాటిని గుర్తించి ఎంబుక్‌లను సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు.

పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

నో స్కూల్ బ్యాగ్ డేలో భాగంగా శనివారం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలు, అల్లికలు, కథలు, యోగా, ధ్యానం వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. నెలలో రెండు రోజులు విద్యార్థులు పుస్తకాల్లేకుండా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. లక్ష్మీపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్ మునీర్ విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కథలు చెప్పించారు.

సంజీవనగర్‌లో ప్రవీణ్ పర్యటన

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మున్సిపాలిటీ పరిధిలోని సంజీవనగర్‌లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా శనివారం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో బండారు శ్రీనాథ్, రజక సంఘం వెంకటరమణ, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, టింబర్ డిపో షఫీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మూళ్ళ అలిబేగ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, ప్రొద్దుటూరు వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాల చరణ్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడపిల్లను ఎదగనివ్వాలి

ప్రొద్దుటూరు : లింగ వివక్ష చూపకుండా ఆడపిల్లను ఎదిగినంత ఎదగనివ్వాలని 18వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్ కోరారు. స్థానిక సచివాలయంలో శనివారం బాలిక హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను స్వేచ్ఛగా పెరగనివ్వాలన్నారు. ఆడపల్లకు చదువు ఎంతో అవసరమన్నారు. తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుతుందన్నారు. ఒకరిపై ఆధారపడకుండా సొంతంగా బతకగలిగే అవకాశం కల్పించాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. చట్టాన్ని అనుసరించి మనం నడుచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువల్లో పూడిక, వ్యర్థాలు తొలగింపు

జమ్మలమడుగు : మున్సిపల్ అధికారులు పట్టణంలోని కాలువల్లో ఉన్న వ్యర్థాలు, పూడికన తొలగింపు చర్యలు చేపట్టారు. శనివారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్ బాషా ఆధ్వర్యంలో ఎత్తపువారి కాలనీ, భాగ్యనగర్ కాలనీలో పూడికలను తొలగించారు. ఈ సందర్భంగా నూర్‌బాషా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు వ్యర్థాలను రోడ్లపై వేయరాదన్నారు. చెత్తాచెదారం ఇళ్ల వద్దకు వచ్చే కార్మికులకు అందజేయాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయడం వలన దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని ఆయన కోరారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

భూ సేకరణకు సహకరించండి



మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేశు, హాజరైన భూ నిర్వాసితులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రింగ్ రోడ్డు చుట్టూ సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణలో సహకరించాలని ఆర్‌డిఒ వెంకటేశు కోరారు. స్థానిక పురపాలక సభాభవనంలో శనివారం భూ నిర్వాసితులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఫిబ్రవరి ఆఖరికి ఆ పనులు పూర్తి చేసేందుకు చూస్తున్నామని తెలిపారు. రింగ్ రోడ్డు చుట్టూ 20 అడుగులతో సర్వీస్ రోడ్డు వస్తుందన్నారు. విజయ హోమ్స్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ రోడ్డు విస్తరణ, బస్టాండ్ సర్కిల్ నుంచి అంబకపల్లె పల్లి సర్కిల్, సిఎస్‌సి చర్చి అహోబిల పురం, ముద్దనూరు రోడ్డు, పార్నపల్లి రోడ్డు సుందరీకరణగా మూడు సర్కిళ్లను చేయబోతున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి భూమిని కోల్పోయేవారు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పులివెందుల ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. భూమి కోల్పోయే వారికి నష్టపరిహారం కూడా మార్కెట్ విలువ కంటే ఎక్కువ వచ్చేలా కృషి చేస్తామన్నారు. అభివృద్ధి చెందాలంటే రవాణా బాగుండాలని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్ల విస్తరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి మాట్లాడుతూ రింగ్ రోడ్డు చుట్టూ భూసేకరణకు సంబంధించి భూములు కోల్పోయేవారు మార్కెట్ విలువ ఎంతెంత ఉంది అనే విషయాలు, ఇంటర్నల్ రోడ్స్‌కు సంబంధించి పులివెందుల రూ.2,12,96,000, భాకరాపురం రూ.2,12,96,000, రిమైనింగ్ గ్రామాలకు సంబంధించి రూ.96,80,000, పులివెందుల రింగ్ రోడ్డు సంబంధించిన పులి వెందుల రూ.1,38,60,000, భాకరాపురం రూ.1,33,10,000, రిమైనింగ్ గ్రామాలకు రూ.64,60,000 ఉందని వివరించారు. అనం తరం భూ నిర్వాసితులు చెప్పిన పలు సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రిస్తామని వారు పేర్కొన్నారు. పురపాలక వైస్ చైర్మన్ హాఫీజీ, సర్వేయర్ సందీప్ పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పిస్తాం : ఎంపిపి

ప్రజాశక్తి - వేంపల్లె

జగనన్న కాలనీల్లో కనీస వసతులు కల్పిస్తామని, లబ్ధిదారులంతా ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. స్థానిక ఎస్‌సి కాలనీలో సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో శనివారం లబ్ధిదారులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ లబ్ధిదారులకు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎస్‌సి జగనన్న లే అవుట్‌లో ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు కరెంటు మీటర్లు, నీటి కుళాయి కనెక్షన్లు ఉచితంగా ఇస్తామన్నారు. గ్రావెల్ రోడ్డు కూడా వేయనున్నట్లు పేర్కొన్నారు. దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో దాదాపు 50 మందికి ఇంటి స్థలాలిచ్చామన్నారు. పనులు ప్రారంభించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ సుకుమార్‌రెడ్డి, ఎపిఎం బాలస్వామి, వైసిపి నాయకుడు జయరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి గాయత్రి

నిబంధనలతో వాహనాలు నడపాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎస్‌పి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు, పురపాలక చైర్మన్ వరప్రసాద్ సూచించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు ఎంవిఐ బి.వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పూలంగళ్ల సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రస్తుతం మరణిస్తున్నారని, మరికొందరు అంగవైకల్యం పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపి పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, రవిశంకర్, యోహాన్, రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ హాజీవల్లి, శ్రీనివాసులు, సిబ్బంది, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ఆర్‌టిఒ ఆర్.సుశీల సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం ఎర్రగుంట్ల సర్కిల్ నుండి రాజీవ్ సర్కిల్ వరకు ద్వి చక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌టిసి బస్టాండ్‌లో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ణీత వేగంతో వాహనాలు నడపాలని కోరారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని సిగ్నల్ బోర్డ్స్ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం మల్లికార్జున, ఎంవిఐ ఎం.నారాయణ నాయక్, ఎఎంవిఐ పి.శ్రీనివాసరెడ్డి, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రజా సం క్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని చౌదరవారి పల్లి ఒసి, బిసి కాలనీల్లో ఆయన పర్య టించారు. ఈ సం దర్భంగా ఆయన ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీరనారాయణరెడ్డి, జడ్‌పిటిసి రామగోవిందరెడ్డి, చౌదరవారి పల్లి సర్పంచు ఓబుల్‌రెడ్డి, ఎంపిడిఒ వెంగమునిరెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ఎర్రగుంట్ల : సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని వలసపల్లి గ్రామంలో శనివారం ఆయన జడ్పీటీసీ బాలయ్యతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదా అని ఆరా తీశారు. గ్రామంలోని ప్రజలు చిన్నపాటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, సిఐ మంజునాథరెడ్డి, సర్పంచు, ఎంపిటిసి, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెరగాలి

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని జగనన్న హౌసింగ్ లేఔట్‌ను డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ శనివారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయానికి సిమెంట్, ఐరన్ కడ్డీలు ఇవ్వడంలేదని లబ్ధిదారులు డిప్యూటీ కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. సిమెంట్, ఇసుక, ఐరన్ సమయానికి అందించాలని, కచ్చితమైన రికార్డులు కూడా ఉండాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగల పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆ శాఖ ఎఇ సుబ్బారావును ఆదేశించారు. కట్టడాలు నెమ్మదిగా సాగుతున్నాయని, పురోగతి సాధించాలన్నారు. మౌలిక వసతులు కల్పించడంలో అలసత్వం వద్దని మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ కృష్ణయ్య, హౌసింగ్ డైరెక్టర్ డేవిడ్, మున్సిపల్ ఆర్ఒ గంగిరెడ్డి, 1వ వార్డు ఇన్‌ఛార్జి ప్రశాంత్, హౌసింగ్ ఎఇ శ్రీనువాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక రాత పరీక్ష-2023 ఆదివారం నిర్వహిస్తున్నారు. పట్టణంలో 23 కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్, అదనపు ఎస్‌పి అడ్మిన్ తుషార్ దూడి పర్యవేక్షణలో స్థానిక ఎఎస్‌పి ప్రేరణకుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు డిఎస్‌పిలు, 15 మంది సిఐలు, 25 మంది ఎస్ఐలు, 400 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఎస్ఐ, పది మంది సిబ్బంది, ప్రతి రెండు పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్‌గా ఒక సిఐను నియమించారు. అభ్యర్థులు రాత పరీక్ష కేంద్రాలను చేరుకొనుటలో ఏదైనా సమస్యలు ఉంటే సహాయం చేయడానికి పోలీస్ శాఖ తరపున కొత్త బస్టాండ్, రాజీవ్ సర్కిల్, రైల్వేస్టేషన్‌లో పోలీస్ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పరిశీలన అధికారిగా ఎస్‌పి చక్రవర్తిని ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించింది.

రేపు విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

ప్రొద్దుటూరు : నేతాజీ సోషియల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 23న సాంఘిక శాస్త్రంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించనున్నట్లు క్లబ్ కన్వీనర్ భాస్కర్‌రావు తెలిపారు. స్థానిక కళ్యాణమండపంలో శనివారం క్లబ్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 36 మండలాల ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యా ర్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభా పరీక్ష శ్రీకృష్ణ దేవాలయంలోని ఫంక్షన్ హాలులో ఉంటుందన్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో వేర్వేరుగా ఉంటుందన్నారు. క్లబ్ అధ్యక్షులు నాగరాజరావు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రూ.3వేలు, రెండవ బహుమతిగా రూ.2వేలు, మూడవ బహుమతిగా రూ.వెయ్యితోపాటు 10 కన్సొలేషన్ బహుమతులు ఉంటాయన్నారు.

కార్మికవర్గ పోరాట దిక్సూచి లెనిన్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

కార్మికవర్గ పోరాట దిక్సూచి లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శని వారం లెనిన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలు చేయడం ఎలాగో లెనిన్ కార్మికవర్గానికి బోధించారని తెలిపారు. మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆయన మరో మెట్టు పైకి తీసుకుపోయి ఒక కళగా మార్చారని తెలిపారు. లెనిన్ తరువాత మార్క్స్-ఏంగెల్స్ సిద్ధాంతం మార్క్సిజంగా కాక మార్క్సిజం-లెనినిజంగా మారిందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండలశాఖ కార్యదర్శి సాన గోవింద్, కమిటీ సభ్యులు గండి సునీల్‌కుమార్, ఎర్రంపల్లి అజయ్, కార్యకర్తలు భాస్కర్, రాజశేఖర్, సందీప్, రాహుల్, సన్ని పాల్గొన్నారు.

లెనిన్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అభివృద్ధికి తోడ్పాటునందించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అభివృద్ధి పనులకు రైతులు భూములు ఇచ్చి తోడ్పాటునందించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జిఎన్ఎస్ కాలువ పనులు చేసేందుకు కావాల్సిన భూసేకరకపై శనివారం అలవలపాడు గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన జిఎన్ఎస్ కాలువ పనులు చేసేందుకు అలవలపాడు గ్రామంలో 20 మంది రైతులకు చెందిన దాదాపు 5.15 ఎకరాల భూమి అవసరమైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. రైతులు సహకరించి ప్రభుత్వం చేపడుతున్న కాలువ పనులకు తమ భూమిని ఇవ్వాలని తహశీల్దార్ కోరారు. ఎకరాకు ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షలు చెల్లిస్తుందన్నారు. రైతులు మాత్రం ఎకరాకు రూ.10 లక్షలపైన ఇవ్వాలని తహశీల్దార్‌ను కోరారు. రైతులు ప్రతిపాదించిన విన్నపాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. సమావేశంలో పిబిసి సర్వేయర్ మద్దిలేటి, డిటి రామకిషోర్, ఇరిగేషన్ డిఇ నాగమణి, ఎఇ శ్రీకాంత్ ఒడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో సిబిఐటి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

ప్రొద్దుటూరు, కడపలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ పోటీల్లో స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వాలీబాల్‌లో డిప్లొమా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించగా, లాంగ్ జంప్‌లో సువర్ణ అనే విద్యార్థి ప్రథమ స్థానం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 800 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించగా పురుషుల బాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం సాధించారు. తమ కళాశాల విద్యార్థులు పోటీల్లో వివిధ స్థానాలు సాధించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'దేవి' విద్యార్థులు

వేంపల్లె : విశాఖలో ఈనెల 25 నుంచి మూడు రోజులపాటు జరిగే 70వ రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు దేవి కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు శనివారం ఆయన క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈనెల 20న కడపలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు మమత, బార్గవి ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో పీడీ రవిశంకర్ ఉన్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శిల్పారామంలో ప్రసాద్ కోలా వారి సౌజన్యంతో యువరాజా డ్యాన్సింగ్ స్కూలు, పులివెందుల వారి చిన్నారులచే టి.యువ కిషోర్, డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో క్లాసికల్, జానపద, వెస్టర్న్ తదితర నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటన తెలిపారు. ఆయా కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'చల్లా' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్ర సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణ ఆలయ యాదవ సేవా సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అన్వర్ థియేటర్ సమీపంలో అన్నదానం చేశారు. కొన్ని నెలలుగా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కడుపునిండా రుచిగల భోజనం పెడుతున్న చల్లా రాజగోపాల్ అభినందనీయులన్నారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవంతుడు ఆయనకు శక్తిని, ఆయురారోగ్య, ఐశ్వర్యాలను కలిగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, తొగట వీరక్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చౌడం రవి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసులు, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రామచంద్ర రాజు, జై చంద్ర, రామయ్య గౌడ్, భాస్కర్‌గౌడ్, ప్రసాద్, శివ, రమణ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్

నిత్యాన్నదానానికి విరాళాలు

చక్రాయపేట : మండలంలోని గండి క్షేత్రంలో నిత్యాన్నదానానికి దాతలు విరివిగా విరాళం ఇచ్చారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుందరెడ్డి చెప్పారు. శనివారం గండి క్షేత్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మారెళ్ల మడక గ్రామానికి చెందిన బొజ్జా అంజన్‌కుమార్‌రెడ్డి రూ.25 వేలు, అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఆగ్రోస్ గోవిందరెడ్డి రూ.20,116, వేంపల్లెకు చెందిన తేజా ఫెర్టిలైజర్ యజమాని రాజశేఖర్‌రెడ్డి రూ.10 వేలు, కడపకు చెందిన శంశాక్‌రెడ్డి రూ.10,116, తగేండుపల్లెకు చెందిన చంద్రఓబుల్‌రెడ్డి రూ.10,116, సిద్దారెడ్డిపల్లెకు చెందిన చంద్రమోహన్‌రెడ్డి విరాళం ఇచ్చినట్లు తెలిపారు. దాతల సహకారం మరవలేమని ఆయన పేర్కొన్నారు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.444/2019

కొవ్వూరు నారాయణరెడ్డి, తండ్రి రామిరెడ్డి, సాకిన్ డోర్ నెం.17/40, జి.కె.స్ట్రీట్, ప్రొద్దుటూరు టౌన్ & మండలం, కడప జిల్లా. ...వాది

Vs

శెట్టిపల్లె విష్ణువర్ధన్‌రెడ్డి, తండ్రి నాగిరెడ్డి, హిందు, హోటల్ వ్యాపారం, సాకిన్ నక్కలదిన్నె గ్రామం, చాపాడు మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

SUMMONS

పై నెంబరు దావాను వాది దావా మొత్తం వగైరాలు రాకోరి ప్రతివాది అయిన నీ పైన దావా దాఖలు చేసివున్నారు. అట్టి దావా యందు ప్రతివాది అయిన నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 02.02.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పైకోర్టు యందు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షము నందు ఎక్స్‌పార్టీగా తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ. అన్నపూర్ణ
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

IN THE CURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE KADAPA.

O.S.No.1015/2020

Andhra Pragathi Grameena Bank Ramanapalli, Represented by its Branch Manager. **...Plaintiff**

Versus

M. Maheswara Reddy, Son of Chenna Reddy, aged about 50 years, Both are R/at Mundlapalli Village of Chennur Mandal, Kadapa District. **...Defendants**

NOTICE TO 1st DEFENDANT

Where as the above plaintiff filed the above suit against the 1st defendant for recovery of the amount due under the loan agreement with interest and costs and the said suit stands posted to 1/2/2023 at 10.30AM. If the defendant fails to appear, the matter will be decided ex-parte.

K.KRISHNA MURTHY,
B.A., B.L.,
Advocate for the Petitioner/Plaintiff
KADAPA.
Cell: 8008229351.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA.

I.A. No. 38/ 2021
O.S. No. 49/2021

T. Navitha D/o Naga Subba Reddy, Hindu aged about 35 Working as a Teacher, Residing at D. No. 8/116-7,Prakash nagar, Kadapa City, Kadapa District. **...Petitioner/ Plaintiff**

V/s

Cheppali Veera Rajasekhar Rao S/o Veera Swamy Hindu aged about 55 years, Residing at Nabikota H/oAkkayapalli, Kadapa City Now residing at D.No. C-31-397,Sionpuram Kadapa City, Kadapa District. **...Respondent/ Defendant**

నోటీసు

పైన తెలిపిన పిటీషన్‌లో వాది దావా దాఖలు ఆస్తిని ఫిజికల్ ఫ్యూచర్ కొరకు ఆడ్వకేట్ కమీషనర్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌ను తేది 23.01.2023న వాయిదా వున్నది. సదరు పిటీషన్‌లో 23.01.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ మీ తరపున వకీలు గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనంతట మీ పై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order Of the Court//

వి. రామమోహన్
అడ్వకేట్, కడప.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA.

I.A. No. 37/ 2021
O.S. No. 49/2021

T. Navitha D/o Naga Subba Reddy, Hindu aged about 35 Working as a Teacher, Residing at D. No. 8/116-7, Prakash nagar, Kadapa City, Kadapa District. **...Petitioner/ Plaintiff**

V/s

Cheppali Veera Rajasekhar Rao S/o Veera Swamy Hindu aged about 55 years, Residing at Nabikota H/oAkkayapalli, Kadapa City Now residing at D.No. C-31-397,Sionpuram Kadapa City, Kadapa District. **...Respondent/ Defendant**

నోటీసు

పైన తెలిపిన పిటీషన్‌లో పిటిషన్/ వాది రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీ పైన ఇంజెక్షన్ కోరుతూ పై పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ తేది 23.01.2023 న వాయిదా వున్నది. సదరు పిటీషన్ 23.01.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ మీ తరపున వకీలు గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనంతట మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order Of the Court//

వి. రామమోహన్
అడ్వకేట్, కడప.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA.

O.S. No. 49/2021

T. Navitha D/o Naga Subba Reddy, Hindu aged about 35 Working as a Teacher, Residing at D. No. 8/116-7, Prakash nagar, Kadapa City, Kadapa District. **...Petitioner/ Plaintiff**

V/s

Cheppali Veera Rajasekhar Rao S/o Veera Swamy Hindu aged about 55 years, Residing at Nabikota H/oAkkayapalli, Kadapa City Now residing at D.No. C-31-397,Sionpuram Kadapa City, Kadapa District. **...Respondent/ Defendant**

నోటీసు

పైన తెలిపిన దావాలో వాది ప్రతివాది అయిన మీ పైన దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా తేది.23.01.2023న వాయిదా వున్నది. సదరు దావా తేదిన అనగా 23.01.2023వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు గానీ మీ తరపున వకీలు గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనంతట మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order Of the Court//

వి. రామమోహన్
అడ్వకేట్, కడప.

గౌరవనీయ ఛైర్మన్, శాశ్వత లోక్ అదాలత్ ప్రజల కోసం యుటిలిటి సర్వీసెస్ : కడప

PLAC. No.12/2020

షేక్ ఇలియాస్ బాషా, తండ్రి షేక్ గౌస్‌మొహిద్దీన్, అతని తండ్రి గౌస్ మొహిద్దీన్ ద్వారా ప్రతినిధి, వయస్సు సుమారు 76 సం॥లు, ముస్లిం కులం, నివాసం డోర్ నెంబర్ 4/41-5, రవీంద్రనగర్, చెమ్ముమియాపేట, కడప జిల్లా. **...పిటిషనర్**

వర్సెస్

R2: పారిక్ మొహమ్మద్ షఫి, నివాసం డోర్ నెం.47/41-5, రవీంద్రనగర్, కడప జిల్లా.

R3: శ్రీమతి పి.జమీలాబీ, భర్త పారిక్ మొహమ్మద్ షఫి, నివాసం డోర్ నెం.47/41-5, రవీంద్రనగర్, కడప.

రెస్పాండెంట్స్ నెం.2 & 3కు నోటీసు

పై కనీన పిటీషనరు షెడ్యూలు ఆస్థికి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్స్ మరియు లింకు డాక్యుమెంట్స్ ఈ కేసులో కనీన 1వ రెస్పాండెంట్ అయిన సిటి యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, కడప బ్రాంచ్ దగ్గర నుంచి స్వాధీనం చేయుటకు ఉత్తర్వులు ఇవ్వమని పై కనీన కోర్టులో పిటీషను దాఖల చేయడం జరిగినది. కనుక పై కనీన కోర్టులో పై కనీన 2,3 రెస్పాండెంట్స్ హాజరు అగుటకు తేది. 31.01.2023న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ఆడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెయును. మీరు హాజరు కాని పక్షంలో మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుములకంగా తెలియజేయుచున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్‌బాబ్జీ
అడ్వకేట్, కడప.